నీటివృథాను అరికట్టండి

అల్లాపూర్, జనవరి 28 : రాజీవ్‌గాంధీ నగర్ ప్రధాన కూడలి వద్ద తాగునీటి పైపులైన్ లీకై రోడ్లపై ఏరులై పారుతున్నది. మరమ్మతులు చేయకుండా అధికారులు జాప్యం చేస్తున్నారని స్థానికు లు ఆరోపిస్తున్నారు. గతంలో ఇనుప బారికేడ్లు ఏర్పాటు చేసిన జలమండలి సిబ్బంది పనులు పూర్తిచేయకుండా వదిలేశారు. అవి తుప్పుపట్టి పోతున్నా, మరమ్మతులు చేయకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తరుచూ ప్రమాదాల బారిన పడుతున్నారని వాహనదారులు, పాదచారులు వాపోతున్నారు. జలమండలి అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

అమ్మలాంటి తెలుగుభాషను కాపాడుకుందాం

యలమర్తి అనురాధను సన్మానిస్తున్న జస్టిస్ డా.గుండా చంద్రయ్య, డా.బెజ్జంకి జగన్నాథ చార్యులు

అల్లాపూర్, జనవరి 28 : అమ్మలాంటి తెలుగుభాషను కాపాడుకుందామని ప్రముఖ కవి, రచయిత్రి యలమర్తి అనురాధ అన్నారు. మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకుని పొట్టి శ్రీరాములు వర్సిటీలో జరిగిన కవి సమ్మేళంలో అల్లాపూర్ డివిజన్ గాయత్రి నగర్ కు చెందిన అనురాధ సరళమైన తెలుగుపదజాలంతో తన కలం నుంచి జాలువారిన కవితలను వేదికపై చదివి వినిపించారు. జస్టిస్ డాక్టర్ గుండా చంద్రయ్య, డాక్టర్ బెజ్జంకి జగన్నాథ చార్యులు ఆమె ను సన్మానించి ప్రశంసాపత్రం అందజేశారు.

అభివృద్ధిపై ప్రభుత్వానికి విజన్ లేదు



శ్మశానవాటికల పనుల పరిశీలించి వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి, అధికారులు

చెరబండరాజు నగర్‌లో నిర్మాణ పనులు పూర్తి చేసుకున్న జడ్పీహెచ్ఎస్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

బాలానగర్, జనవరి 28 : నెలలు గడుస్తున్నా.. హామీలు నెరవేర్చకపోవడంతోపాటు, అభివృద్ధిపై ప్రభుత్వానికి విజన్ లేదని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం బాలానగర్ డివిజన్ పరిధిలోని రాజుకాలనీ, చెరబండరాజునగర్, వినాయక్‌నగర్, పిరోజ్‌గూడలలోని శ్మశానవాటికలను కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. బాలానగర్‌లో నాలా పరీవాహక ప్రాంతం ఉండడంతో దోమల బెడద అధికంగా ఉంటుందన్నారు. జీహెచ్ఎంసీ, శానిటేషన్ విభాగం, ఎంటామాలజీ విభాగం అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఫాగింగ్, రసాయనాల పిచికారీ చేయాలని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించడంలో కృషి చేసిందని పేర్కొన్నారు. 14 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పనులకు నిధులు కేటాయించక పోవడం బాధాకరమన్నారు. తాను ప్రజా శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. బాలానగర్ డివిజన్ పరిధిలోని పలు శ్మశాన వాటికల పెండింగ్ అభివృద్ధి పనులకోసం ప్రభుత్వం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఈఈ గోవర్ధన్‌గౌడ్, ఏఈ సునీల్ కుమార్, జలమండలి అనిల్‌కుమార్, బస్తీ వాసులు సునిల్‌కుమార్, అమర్‌నాథ్, వసంతరావు, మనోహర్ రెడ్డి, సిద్ధిరాములు, నాగేశ్, జంగయ్య, యాదయ్య, ఎడ్ల ప్రభాకర్, ఎడ్ల కవిత, బీఆర్ఎస్ నాయకులు అంబటి సునిల్‌కుమార్, పంజా రాంచందర్, ముదిరాజ్, రవీందర్, ఎండీ ఖాజా, రత్నం, రంగంపేట శ్రీనివాస్ ముదిరాజ్, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సకల సౌకర్యాలతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

బాలానగర్ డివిజన్ పరిధి చెరబండరాజు నగర్‌లో సకల సౌకర్యాలతో గ్లాండ్ ఫార్మా పరిశ్రమ వారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను నిర్మించినట్లు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. బాలానగర్ డివిజన్‌లో కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డితో కలిసి చెరబండరాజునగర్‌లో నిర్మాణ పనులు పూర్తి చేసుకున్న పాఠశాలను పరిశీలించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్లాండ్ ఫార్మా పరిశ్రమ సహకారంతో చెరబండరాజునగర్‌లో పాఠశాల నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేశామని సంతోషం వ్యక్తం చేశారు. ఆధునిక పరికరాలతో బెంచీలు తయారు చేయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం అరుణజ్యోతి, ప్రాథమిక పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి పాల్గొన్నారు.

జర్నలిస్టు పేరుతో వసూళ్లకు పాల్పడుతున్న వారిని కట్టడి చేయాలి

కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావుకు వినతిపత్రం ఇస్తున్న జర్నలిస్ట్ సంఘం నాయకులు

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 28 : జర్నలిస్టుల పేరుతో వసూళ్లకు పాల్పడుతున్న రాజకీయ నాయకులు, జీహెచ్ఎంసీ అధికారులను కట్టడి చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతో పాటూ కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేశ్, జనసేన ఇన్‌చార్జి ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్, బీజేపీ రాష్ట్ర నాయకుడు మాధవరం కాంతారావుకు కూకట్‌పల్లి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. జర్నలిస్ట్‌లకు డబ్బులివ్వాలని రాజకీయ నాయకులు భవన నిర్మాణదారులను బెదిరిస్తూ వస్తూళ్లకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు, అటు జీహెచ్ఎంసీ అధికారులను కట్టడి చేయాల్సిన అవసరం ఉందని కోరారు. దీనికి ఆయా పార్టీల నాయకులు సానుకులంగా స్పందించి.. జర్నలిస్ట్‌లకు అన్ని విధాలుగా సహకరిస్తామన్నారు. కార్యక్రమంలో జర్నలిస్ట్ సంఘం జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు, రాష్ట్ర నాయకులు తొట్ల పరమేశ్, ఆర్.కె.దయాసాగర్, మామిడాల రవీందర్‌రెడ్డి, నిమ్మల శ్రీనివాస్, కూకట్‌పల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఎంఏ కరీం, కార్యదర్శి రంజిత్‌కుమార్, మాణిక్యరెడ్డి, గంగరాజు, నవీన్‌రెడ్డి, లక్ష్మణ్, సదా మహేశ్, హరిబాబు, నజీర్, నాగరాజు, ప్రవీణ్, శ్రీనివాస్ యాదవ్, చంద్ర, పవన్, తిరుపతి, భాస్కర్, నర్సింగరావు, వెంకట్‌రావు, సోమిరెడ్డి పాల్గొన్నారు.

మురుగు చేరకుండా చర్యలు చేపట్టాలి

జీడిమెట్ల అల్లంచెరువును అధికారులతో కలిసి సందర్శిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్, జనవరి 28 : జీడిమెట్ల డివిజన్ దండముడి కాలనీకి ఆనుకొని ఉన్న అల్లంచెరువులోకి మురుగునీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. మంగళవారం ఆయన చెరు వు పరిసరప్రాం తాన్ని అధికారులతో కలిసి సందర్శించి పరిశీలించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అల్లంచెరువును కాకతీయ మిషన్ పథకం కింద రూ.40 లక్షల వ్యయంతో సుందరీకరణ చేసి, స్థానికులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు సౌకర్యాలు కల్పించామన్నారు. ఎట్టి పరిస్థితిలో చెరువులో మురుగునీరు చేరకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ సర్కిల్ ఇంజినీరింగ్ అధికారులు, కాలనీవాసులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

శ్మశానవాటికలు అభివృద్ధి చేయండి

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 28 : కూకట్‌పల్లిలోని శ్మశాన వాటికలను అదర్శవంతంగా అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే కృష్ణారావు కోరారు. మంగళవారం కూకట్‌పల్లి దయార్‌గూడ, ప్రశాంత్‌నగర్‌లలోని శ్మశాన వాటికను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులతో కలిసి పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్మశాన వాటికలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. చివరి ఘట్టంకోసం వచ్చేవారికి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. వాటికలో స్నానపు గదులు, కాంపౌండ్ వాల్ నిర్మాణం చేయాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, ఈఈ గోవర్ధన్, డీఈ నిఖిల్‌రెడ్డి, ఏఈ సునీల్, ప్రసన్న, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

విజేతలకు అభినందనలు

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 28 : బాలానగర్ డివిజన్ రాజీవ్‌గాంధీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన టీం స్పైకర్ క్రీడాకారులను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యువత క్రీడల్లో నైపుణ్యాలు పెంచుకుని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని పిలుపునిచ్చారు. కాలనీ యువతలో క్రీడాస్ఫూర్తిని నింపేందుకు పోటీలను నిర్వహించిన కాలనీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, కార్యదర్శి నరేశ్‌ను అభినందించారు.

అంబులెన్స్ డ్రైవర్లకు అవగాహన

అంబులెన్స్ డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ సాదుల శ్రీనివాస్

కుత్బుల్లాపూర్ : రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు అంకితాభావంతో వాహనాలు నడుపాలని మేడ్చల్ రవాణా శాఖ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ సాదుల శ్రీనివాస్ సూచించారు. రోడ్డు భద్రత మాససోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం పేట్ బషీరాబాద్‌లోని జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో అంబులెన్స్ డ్రైవర్లకు అవగాహన కల్పించారు. మద్యంసేవించి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడుపవద్దని సూచించారు. ప్రమాదంలో గాయపడిన వారిని రక్షించడమే ప్రథమ కర్తవ్యంగా పని చేయాలన్నారు.కార్యక్రమంలో రవాణాశాఖ అధికారులు, సిబ్బంది, అంబులెన్స్ డ్రైవర్లు పాల్గొన్నారు.

థర్మకేబుల్ కంపెనీలో వేతన ఒప్పందం

యూనియన్ నాయకుడు నాగరాజును సన్మానిస్తున్న కార్మిక సంఘం ప్రతినిధులు

జీడిమెట్ల, జనవరి 28 : జీడిమెట్ల పారిశ్రామిక వాడలో థర్మకేబుల్ కంపెనీలో నూతన వేతన ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. మూడేండ్లకు గాను 10 వేలు, ముగ్గురు కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యూలరైజ్ చేస్తామని కంపెనీ ఒప్పందం కుదుర్చుకున్నది. కార్మికుల కుటుంబానికి ఏడాదికి రెండు లక్షల హెల్త్ ఇన్సూరెన్స్, దసరాకు నెల జీతం బోనస్, ఏడాదికి రెండు జతల బూట్లు, బట్టలు, షిఫ్ట్‌లో అలవెన్స్ వీడియో పాయింట్ ఇస్తామని సంస్థ ప్రతినిధి నారాయణ, కార్మిక యూనియన్ నాయకుడు నాగరాజు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు వెంకట్‌రెడ్డి, భజన్ ఖాన్, భాస్కర్‌రెడ్డి, సురేశ్, మాలిక్, కార్మికులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో స్ట్రీట్‌లైట్ల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కార్పొరేటర్ సబీహాబేగం జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డిని మంగళవారం ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. కార్పొరేటర్ వెంట మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్ ఉన్నారు.

- అల్లాపూర్

సిబ్బందికి అభినందనలు

మియాపూర్ , జనవరి 28 : ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఉత్తమ పనితీరు కనబరిచిన సిబ్బందిని చందానగర్ సర్కిల్ ఉప కమిషనర్ మోహన్‌రెడ్డి అభినందించారు. ఉత్తమ బీఎల్వోగా అనిత, బీఎల్వో సూపర్‌వైజర్‌గా రాజు మెరుగైన జాబితా తయారీలో ఇటీవల నియోజకవర్గ ఓటరు నమోదు అధికారులతో ప్రశంసాపత్రం అందుకున్నారు. వారిని డీసీ ప్రత్యేకంగా అభినందించారు. వారి పనితీరుతో తోటి సిబ్బందికి స్ఫూర్తిగా నిలిచారన్నారు. ఓటరు జాబితా సవరణలో నూతన ఓటర్ల నుంచి మంచి స్పందన వచ్చిందని, ఓటరు చైతన్యంలో సిబ్బంది పాత్ర అభినందనీయమన్నారు.

పీజీ కోర్సుల మొదటి సెమిస్టర్ పరీక్ష ఫీజు స్వీకరణ గడువు పొడిగింపు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 28: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అన్ని పీజీ కోర్సుల పరీక్ష ఫీజు స్వీకరణ గడువును పొడిగించినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ, ఎమ్మెస్సీ, ఎంకామ్, ఎంఎస్డబ్ల్యూ, ఎంలిబ్ఐఎస్సీ, ఎంజేఅండ్ఎంసీ కోర్సుల మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫీజును వచ్చే నెల 1వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. రూ.300 అపరాధ రుసుముతో 6వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫీజు స్వీకరణ

ఓయూ పరిధిలోని అన్ని పీజీ కోర్సుల మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ, ఎమ్మెస్సీ, ఎంకామ్, ఎంఎస్డబ్ల్యూ, ఎంలిబ్ఐఎస్సీ, ఎంజేఅండ్ఎంసీ కోర్సుల మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫీజును వచ్చే నెల 6వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. రూ.300 అపరాధ రుసుముతో వచ్చే నెల 11వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలి

పేట్ బషీరాబాద్ సీఐ విజయ్‌వర్ధన్‌కు వినతిపత్రం అందజేస్తున్న గాయత్రి నగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు

కుత్బుల్లాపూర్, జనవరి 28 : జీడిమెట్ల డివిజన్ గాయత్రి నగర్ కాలనీలో సాయంత్రం సమయంలో కొందరి ద్వారా మహిళలు, చిన్నపిల్లలకు ఇబ్బందులు ఎదురవుతాన్నాయని, పోలీస్ పెట్రోలింగ్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు మంగళవారం పేట్ బషీరాబాద్ సీఐ విజయ్‌వర్ధన్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రధాన రోడ్లలో నిలబడి సిగరెట్లు తాగడం, కార్లలో వచ్చి మద్యం సేవించడం వంటి అసాంఘిక కార్యకలాపాలు చేస్తున్నారని సీఐ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన సీఐ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు కళ అచ్యుత వర్ధన్, రామరాజు, విజయభాస్కర్, శ్రీరాములు, ప్రవీణ్, సత్తిరెడ్డి, సంతోషిరెడ్డి పాల్గొన్నారు.

నేడు రక్తదాన శిబిరం, అన్నప్రసాద వితరణ

కాప్రా, జనవరి 28: ప్రముఖ పారిశ్రామికవేత్త,అందరికీ ఆత్మీయుడు, ఆపద్బాంధవుడు, ఇటీవల మృతిచెందిన మన్నె సుబ్రహ్మణ్యం జయంతి సందర్భంగా కుషాయిగూడ ఇండస్ట్రీయల్ క్యాంటీన్ ఆవరణలో బుధవారం ఉదయం 10 గంటలకు రక్తదాన శిబిరం, మధ్యాహ్నం ఒంటిగంట నుంచి అన్నప్రసాద వితరణ, సహపంక్తి భోజన కార్యక్రమం ఏర్పాటు చేశామని మన్నె సుబ్రహ్మణ్యం అభిమానులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని మన్నె సుబ్రహ్మణ్యం మిత్ర బృందం ప్రతినిధులు కోరారు.

రేపటి నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు

మల్లాపూర్, జనవరి 28 : ఈనెల 30వ తేదీ నుంచి ఫిబ్రవరి 7వ తేదీ వరకు మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ మంగపురం కాలనీలోని శ్రీ వేంటేశ్వర ఆలయ శ్రీవారి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ ఆలయం నిర్మాణం 50 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా వైభవంగా బ్రహ్మోత్సవాలను కుంబాభాభిషేకం, శ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో దివ్య మంగళ శాసనములతో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామన్నారు.భక్తులు పాల్గొనాలని ఆయన కోరారు.

పనుల్లో వేగం పెంచండి

హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట రోడ్డులో చేపడుతున్న వరద కాలువ నిర్మాణ పనులను కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు మంగళవారం పరిశీలించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. పనులలో జాప్యంతో ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని, వేగం పెంచాలని కోరారు. అదనపు యంత్రాలు, కార్మికులను ఉపయోగించి వీలైనంత త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు పేర్కొన్నారు. పనులు పూర్తయ్యే వరకు ట్రాఫిక్ మళ్లింపు నేపథ్యంలో వాహనదారులు సహకరించాలన్నారు.

- మియాపూర్

డిగ్రీ కోర్సుల పరీక్ష ఫలితాల రీవాల్యుయేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 28: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అన్ని డిగ్రీ కోర్సుల పరీక్ష ఫలితాల రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకామ్, బీఎస్సీ, బీబీఏ, బీఎస్‌డబ్ల్యూ కోర్సుల మొదటి, మూడు, ఐదో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను మూడు వారాల తరువాత నుంచి సంబంధిత కళాశాలల్లో తీసుకోవాలని సూచించారు. ఈ ఫలితాలపై రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.500 చొప్పున చెల్లించి వచ్చే నెల 4వ తేదీలోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. రూ.200 అపరాధ రుసుముతో 6వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి వచ్చే నెల 6వ తేదీలోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని పేర్కొన్నారు.

బీఏఎస్ఎల్‌పీ రెగ్యులర్, బ్యాక్‌లాగ్, వన్‌టైం చాన్స్ పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఏఎస్ఎల్‌పీ పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు మొదటి, రెండు, మూడు, నాలుగు, ఆరో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షలతో పాటు వన్‌టైం చాన్స్ పరీక్ష ఫీజును వచ్చే నెల 10వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. రూ.500 అపరాధ రుసుముతో 13వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను మార్చి నెలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

విద్యుత్ ఉండని ప్రాంతాలు

మియాపూర్ , జనవరి 28 : 11 కేవీ పీజేఆర్ నగర్ ఫీడర్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల నిమిత్తం జన్మభూమి కాలనీ, శివమ్మ కాలనీ, మహావీర్ నగర్ , పీజేఆర్ నగర్, పోలీస్‌స్టేషన్ ప్రాంతాల్లో బుధవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు , 11 కేవీ జలకన్య ఫీడర్ పరిధిలో వినాయక నగర్, సమతనగర్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకు , 11 కేవీ పోలీస్‌స్టేషన్, వెస్టర్న్ హిల్స్ ఫీడర్ల పరిధిలో అడ్డగుట్ట రోడ్ నం.1, 2, 3, 4, 5 , 6, 7 ప్రాంతాల్లో, వెస్టర్న్ హిల్స్, అడ్డగుట్ట వాటర్‌ట్యాంక్ ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు భాగ్యనగర్ ఏఈ షాబాజ్ మంగళవారం తెలిపారు.

కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 28 : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో మంగళవారం కూరగాయల ధరలు కింది విధంగా ఉన్నాయి. (కేజీ –రూపాయల్లో ..) టమాట 13, వంకాయ 28, బెండ 40, పచ్చిమిర్చి 45, బజ్జి మిర్చి 28, కాకర 38, బీర 45, క్యాబేజి 13, ఫ్రెంచ్ బీన్స్ 45, క్యారెట్ 23, కాలీఫ్లవర్ 30, దొండ 45, చిక్కుడు 45, గోరుచిక్కుడు 28, బీట్‌రూట్ 23, క్యాప్సికం 40, ఆలుగడ్డ 28, కీర 28, దోస 18, సొరకాయ 20, పొట్లకాయ (1) 20, కందగడ్డ 65, ఉల్లిపొరక 40, ఉల్లిగడ్డ 39, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 9, చామగడ్డ 40, ముళ్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 35, గుమ్మడి 30, నిమ్మకాయలు(12) 30 నుంచి 40, మునగకాయ(1) 10 నుంచి 12, పచ్చి బఠానీ 45, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు (200గ్రా.) 40, ఎండుమిర్చి 200, అల్లం 80, వెల్లుల్లి 280, చింతపండు 140, కరివేపాకు 80గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9:30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.314 of 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS PVT. LTD, Br. Mahabubnagar. ... Disputant
And
M. Koteshwar Reddy and others ... Opponents
NOTICE
To
2) M. Maheshwar Reddy S/o M.Gopal Reddy, aged 62 years, Occ: Pro.Marri fuel Station, B/o Res:17-3-386/SN/9, Sai Thirumala Towers, Champapet, Hyderabad, R/o Plot No.2, Vaishali nagar, Madhina guda, Near Poluomi Estate, Miyapur, Rangareddy.
3) G. Sreedhar Reddy S/o Ram Reddy, aged 52 years, occ: Pro. Venkateshwara Hydraulics Engineers, B/o 7-4-301, Beside Barath Lodge Lane, Geetha Nagar, Ferozgudda, Secunderabad, R/o H.No. 596/4, Pragathi Nagar, Opp: JNTU, Kukatpally, Hyderabad ..Opponents
Claim for Recovery of Rs.2,20,342/- (Rupees, Two Lakhs Twenty thousand Three Hundred Forty Two only)
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on 22-02-2025 at 11-30A.M. for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415